క్లుప్తంగా

పనిచేయని ఎస్‌బీఐ క్యాష్ డిపాజిట్ మిషన్లు


పనిచేయని సీడీఎం

రాయదుర్గంటౌన్: పట్టణంలోని ఎస్‌బీఐ క్యాష్ డిపాజిట్ మిషన్లు పనిచేయక ఖాతాదారులు నగదు డిపాజిట్ చేసేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ఎస్‌బీఐ బ్రాంచి వద్ద ఉన్న సెంటర్‌లో రెండు క్యాష్ డిపాజిట్ యంత్రాలు ఉన్నాయి. దాదాపు రెండు వారాల నుంచి మిషన్లు పనిచేయడం లేదు. దీంతో రోజూ ఖాతాదారులు వచ్చి వెనుదిరుగుతున్నారు. ఈ విషయమై ఎస్‌బీఐ బ్రాంచి మేనేజర్ మృత్యుంజయను 'సాక్షి' వివరణ కోరగా.. తరుచూ మరమ్మతుల కారణంగా పాత మిషన్ల స్థానంలో కొత్త క్యాష్ డిపాజిట్ మిషన్లు వచ్చాయని, వాటిని మరో వారంరోజుల్లోగా ఇన్‌స్టాల్ చేసి అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు.

వైద్య సిబ్బందికి సన్మానం

కణేకల్లు: మండలంలోని యర్రగుంట పీహెచ్‌సీలో పని చేస్తున్న వైద్యసిబ్బందికి మహాత్మ గాంధీ 155వ జయంతిని పురస్కరించుకొని పుల్లంపల్లి పాఠశాల హెచ్‌ఎం జయరామిరెడ్డి సత్కరించారు. డాక్టర్ విజయకుమార్‌తో పాటు, ల్యాబ్ టెక్నీషియన్, స్టాఫ్ నర్స్, ఆశ వర్కర్లకు శాలువాతో సన్మానించారు. అంతకు ముందు గాంధీజీ చిత్రపటం వద్ద హెచ్‌ఎం, వైద్య సిబ్బంది నివాళులర్పించారు.

కొనకొండ్ల పంచాయతీ కార్యదర్శిగా ఎం.వి.ప్రసాద్



వజ్రకరూరు: కొనకొండ్ల మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శిగా ఎం.వి.ప్రసాద్ నియమితులయ్యారు. బుక్కపట్నం నుంచి ఆయన ఇక్కడకు బదిలీపై వచ్చారు. బుధవారం నూతన కార్యదర్శి ఎం.వి.ప్రసాద్ మాట్లాడుతూ ప్రజాసమస్యలను పరిష్కరించడంతో పాటు పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తానని వెల్లడించారు.

డిప్యూటీ తహసీల్దార్‌గా నరేష్‌కుమార్



వజ్రకరూరు: డిప్యూటీ తహసీల్దార్‌గా ఎం.నరేష్ కుమార్ నియమితులయ్యారు. ఇక్కడ పనిచేస్తున్న డిప్యూటీ తహసీల్దార్ చంద్రశేఖర్ విడపనకల్లుకు బదిలీ అయ్యారు. దీంతో ఉరవకొండ తహసీల్దార్ కార్యాలయంలో రీసర్వే డీటీగా విధులు నిర్వర్తిస్తున్న ఎం.నరేష్‌కుమార్‌ను వజ్రకరూరు డిప్యూటీ తహసీల్దార్‌గా బదిలీ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు.

ఆరుగురు వీఆర్వోల బదిలీ

వజ్రకరూరు: మండలంలో ఆరుగురు వీఆర్వోలు (గ్రామ రెవెన్యూ అధికారులు) బదిలీ అయ్యారు. ఇందుకు సంబంధించిన వివరాలను తహసీల్దార్ నయాజ్ అహమ్మద్ బుధవారం విలేకరులకు వెల్లడించారు. వజ్రకరూరు వీఆర్వో అరుణ ఉరవకొండ మండలం చిన్న ముష్టూరుకు, కొనకొండ్ల వీఆర్వో చంద్ర గుంతకల్లు మండలం నెలగొండకు, చిన్న హోతూరు వీఆర్వో సుధాకర్ గుంతకల్లు మండలం తిమ్మాపురానికి బదిలీ అయినట్లు తెలిపారు. గూళ్యపాళ్యం వీఆర్వో వన్నూరప్ప ఇదే మండలంలోని చిన్నహోతూరుకు బదిలీ అయ్యారన్నారు. గడేహోతూరు వీఆర్వో సురేంద్ర చాబాలకు బదిలీ కాగా.. అక్కడపనిచేస్తున్న ఈశ్వర్ గడేహోతూరుకు బదిలీ అయ్యారని చెప్పారు.

సర్పంచ్‌కు పరామర్శ


బెంగళూరులోని ఆస్పత్రి వద్ద మెట్టు విశ్వనాథ్‌రెడ్డి, నాయకులు

బొమ్మనహాళ్: ద్విచక్ర వాహనంపై నుంచి ప్రమాదవశాత్తూ ఇటీవల కింద పడిపోవడంతో బొల్లనగుడ్డం సర్పంచ్ గాదిలింగప్ప గాయపడ్డారు. ఇందులో భాగంగానే ఆయన బెంగళూరులోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ యువజన నాయకుడు మెట్టు విశ్వనాథ్‌రెడ్డి బుధవారం బెంగళూరు వెళ్లి గాదిలింగను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆయన వెంట వైస్ ఎంపీపీ కందేపల్లి రమేష్, నాయకులు పయ్యావుల సత్యన్న, సర్పంచ్ పరమేశ్వర, లక్ష్మీనారాయణ తదితరులన్నారు.

గాయపడిన వ్యక్తి మృతి


మృతుడు మొండి సంజప్ప

వజ్రకరూరు: పీసీ ప్యాపిలి వద్ద సెప్టెంబర్ 26న జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి అనంతపురం సర్వజనాస్పత్రిలో చికిత్స పొందుతున్న ఉరవకొండలోని డ్రైవర్స్‌కాలనీకి చెందిన మొండి సంజప్ప(48) బుధవారం ఉదయం మృతి చెందారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. భార్య పుష్పావతి ఫిర్యాదు మేరకు వజ్రకరూరు పోలీసులు కేసు నమోదు చేశారు.


గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎంపీ తలారి రంగయ్య,నాయకులు


కణేకల్లులో గాంధీజీకి నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ, ఎంపీపీ, అధికారులు


ఉరవకొండలో గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ, ఎంపీటీసీలు

మహాత్మాగాంధీ బాటలో పయనిద్దాం

జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాల్లోని అన్ని ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. గాంధీజీ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ప్రజాప్రతినిధులు, అధికారులు నివాళులర్పించారు. గాంధీ మార్గంలో పయనిద్దామని పిలుపునిచ్చారు.

- అన్ని ప్రాంతాల్లో ఘనంగా జాతిపిత జయంతి
- చిత్రపటాల వద్ద నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు, అధికారులు


రాయదుర్గం: గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, మున్సిపల్ చైర్‌పర్సన్ శిల్ప


ఆర్డీఓ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ట్రైనీ కలెక్టర్, ఇన్‌చార్జ్ ఆర్డీఓ వినూత్న, అధికారులు


కూడేరు: తహసీల్దార్ కార్యాలయంలో నివాళులు అర్పిస్తున్న దృశ్యం

రాయదుర్గంటౌన్: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో గాంధీ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప కౌన్సిలర్లతో కలిసి గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యాలయ ఆవరణంలో మున్సిపల్ చైర్‌పర్సన్ శిల్ప, కమిషనర్ దివాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛతాహీ సేవ ముగింపు కార్యక్రమంలో భాగంగా పరిసరాలను శుభ్రం చేసి స్వచ్ఛత పాటించారు. అనంతరం బళ్లారి రోడ్డులోని కంపోస్ట్ యార్డులో లెగసీ వేస్ట్ వ్యర్థాలను వేరే చేసే యంత్రాన్ని ప్రారంభించారు.

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో...

ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు జయంతి సురేష్ ఆధ్వర్యంలో పట్టణంలోని గాంధీజీ విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించారు.

కణేకల్లు: గాంధీజీ ఆశయ సాధనకు అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా కృషిచేద్దామని జెడ్పీ సభ్యురాలు డి.పద్మావతి పిలుపునిచ్చారు. కణేకల్లులోని సచివాలయం–2లో బుధవారం మేజర్ గ్రామ పంచాయితీ సర్పంచు నిర్మల అధ్యక్షతన గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా గాంధీజీకి జెడ్పీ సభ్యురాలు, ఎంపీపీ యు.లీలావతి, సర్పంచు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ప్రసాద్‌లతో పాటు పలువురు నివాళులర్పించారు.

గుమ్మఘట్ట: మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో మహాత్మాగాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. గాంధీజీ చిత్రపటానికి అధికారులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

బొమ్మనహాళ్: బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం జాతిపిత మహాత్మాగాంధీ చూపిన బాటలో ప్రతి ఒక్కరూ పయనిద్దామని తహసీల్దార్ మునివేలు అన్నారు. బుధవారం మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళురించారు.

కూడేరు: జాతిపిత మహాత్మ గాంధీ బాటలో పయనిద్దామని తహసీల్దార్ మహబూబ్ బాషా పిలుపునిచ్చారు. బుధవారం కూడేరు తహసీల్దార్ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సూర్యప్రతాప్, ఆర్‌ఐ ప్రసన్న కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉరవకొండ: ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో గాంధీ విగ్రహం వద్ద ఎంపీపీ వెలిగొండ నరసింహులు, ఎంపీటీసీలు ఈడిగప్రసాద్, ఈశ్వర్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఉరవకొండ పంచాయతీ కార్యాలయంలో పాలకవర్గ సభ్యులు, ఈఓ గౌస్‌సాహెబ్‌తో కలిసి సర్పంచ్ లలితమ్మ మహాత్మగాంధీకి పూలమాల వేసి నివాళులర్పించారు.

చీపురు పట్టి.. రోడ్లు ఊడ్చి

స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం ముగింపు సందర్భంగా ఉరవకొండ క్లాక్‌టవర్ వద్ద ఈఓ గౌస్‌సాహెబ్ ఆధ్వర్యంలో సర్పంచ్ మీనుగ లలితమ్మ, పాలకవర్గ సభ్యులు చీపుర్లు పట్టి రోడ్డు మీద ఉన్న చెత్తా చెదారాన్ని ఊడ్చి, శుభ్రం చేశారు.

మహాత్ముని ఆశయాలు కొనసాగిద్దాం

కళ్యాణదుర్గం: మహాత్మాగాంధీ ఆశయాలను కొనసాగిద్దామని మాజీ ఎంపీ, వైఎస్సార్‌సీపీ కళ్యాణదుర్గం సమన్వయకర్త డాక్టర్ తలారి రంగయ్య పిలుపునిచ్చారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో బుధవారం గాంధీ 155వ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, సీనియర్ నేత మాదినేని ఉమామహేశ్వర నాయుడు తదితరులతో కలిసి గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజ్‌కుమార్, పార్టీ పట్టణ కన్వీనర్ గోపారం శ్రీనివాసులు, సీనియర్ నాయకులు సుధీర్, తిరుమల వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక గాంధీ చౌక్‌లో మహాత్ముని విగ్రహానికి నివాళులర్పించి అన్నదానం చేపట్టారు.

ఆర్డీఓ కార్యాలయంలో..

స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ట్రైనీ కలెక్టర్, ఇన్‌చార్జ్ ఆర్డీఓ వినూత్న, అధికారులతో కలిసి గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కంబదూరు: మండల పరిషత్ కార్యాలయంలో జెడ్పీటీసీ గుద్దెళ్ల నాగరాజు, వైఎస్సార్ సీపీ బీసీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి గోవిందు ఆధ్వర్యంలో బుధవారం గాంధీజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పారిశుధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు.

కుందుర్పి: మండలవ్యాప్తంగా బుధవారం గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ కమలమ్మ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి, సర్పంచులు మారుతేశ్వరీ, అతావులా తదితరులు గాంధీ సేవను కొనియాడారు.

శెట్టూరు: అందరం గాంధీ అడుగుజాడల్లో నడుద్దామని ఎంపీపీ లక్ష్మీదేవి అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో కలిసి ఎంపీపీ గాంధీ జయంతిని నిర్వహించారు. కార్యక్రమలో ఈఓఆర్డీ రఘురాంరావు, వైఎస్సార్‌సీపీ మాజీ మండల కన్వీనర్ సోమనాథ రెడ్డి, స్థానిక సర్పంచ్ కుమార్ పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం: మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం గాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు. ఎంపీపీ చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీడీఓ దాసానాయక్ గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

బెళుగుప్ప: మండలంలోని ఎమ్మార్సీలో ఎంఈఓ మల్లారెడ్డి కార్యాలయ అధికారులతో కలసి గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. తగ్గుపర్తి, ఎర్రగుడి సచివాలయాల్లో వైస్ ఎంపీపీ పుష్పావతి, సర్పంచ్‌లు ప్రకాశ్‌రెడ్డి, మానికలు పంచాయితీ అధికారి వర్ల శంకర్‌తో కలసి బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

వజ్రకరూరు: బాపూజీ మార్గం అందరికీ ఆదర్శనీయమని చాబాల సర్పంచ్ మల్లెల జగదీష్ అన్నారు. బుధవారం చాబాల సచివాలయంలో జాతిపిత మహాత్మ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అలాగే వజ్రకరూరు సచివాలయంలో గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ మోనాలిసా, ఎంఈఓ ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నయాజ్ అహమ్మద్, డిప్యూటీ తహసీల్దార్ నరేష్‌కుమార్, వీఆర్వోలు, సిబ్బంది గాంధీజీకి నివాళులర్పించారు.


గాంధీ విగ్రహం వద్ద అన్నదానం చేస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు


పారిశుధ్య కార్మికులను సన్మానిస్తున్న జెడ్పీటీసీ గుద్దెళ్ల నాగరాజు, గోవిందు


గుమ్మఘట్ట: మహాత్మా గాంధీజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రెవెన్యూ సిబ్బంది


వజ్రకరూరులో చెత్తను ఊడుస్తున్న దృశ్యం


శెట్టూరులో గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ లక్ష్మీదేవి

తాగునీటి కోసం రోడ్డెక్కిన మహిళలు


మున్సిపల్ అధికారులను నిలదీస్తున్న మహిళలు

కళ్యాణదుర్గం రూరల్: తాగునీటి సమస్య తీర్చాలని కోరుతూ పట్టణంలోని వడ్డే బండవీధి కాలనీవాసులు బుధవారం రోడ్డెక్కారు. తాగునీటి సమస్య తీర్చాలని కోరుతూ పట్టణంలోని టీసర్కిల్ వద్ద ధర్నా చేపట్టారు. ఈసందర్భంగా మహిళలు మాట్లాడుతూ వారం రోజులుగా తాగునీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, మున్సిపల్ అధికారులకు చెప్పినా పట్టించుకోలేదన్నారు. ఎమ్మెల్యే సురేంద్రబాబు తమ సమస్యలు పట్టించుకోకుండా విహారయాత్రలకు పరిమితమయ్యాడని విమర్శించారు. ఎన్నికల్లో ఎలాంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానని చెప్పిన ఎమ్మెల్యే ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. సమాచారం తెలుసుకున్న మున్సిపల్ అధికారులు అక్కడికి చేరుకుని మహిళలతో మాట్లాడారు. సమస్య పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇవ్వడంతో వారు ఆందోళన విరమించారు.

అనంతరెడ్డి మృతి పార్టీకి తీరని లోటు


అనంతరెడ్డి భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త గోవిందరెడ్డి

గుమ్మఘట్ట: కోట్ల అనంతరెడ్డి మరణం పార్టీకి తీరని లోటని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి అన్నారు. మండలంలోని బేలోడు గ్రామంలో సర్పంచ్ కోట్ల ఉమేష్‌రెడ్డి తండ్రి కోట్ల అనంతరెడ్డి (56) బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మెట్టు గోవిందరెడ్డి గ్రామానికి చేరుకుని మృతదేహం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. ఆయన వెంట వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి ఉపేంద్రరెడ్డి, మండల కన్వీనర్ గొని లక్ష్మీకాంతారెడ్డి, సర్పంచులు రాజేష్, వినూత, ఎంపీటీసీలు గోవింద, శ్యామలమ్మ తదితరులు ఉన్నారు.

నూతన మద్యం పాలసీ రద్దు చేయాలి


గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందిస్తున్న ఐద్వా, సీఐటీయూ నాయకులు

కళ్యాణదుర్గం రూరల్: రాష్ట్ర ప్రభుత్వం నూతన మద్యం పాలసీ రద్దు చేయాలని ఐద్వా డివిజన్ కార్యదర్శి లత డిమాండ్ చేశారు. ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన మద్యం పాలసీ ఉపసంహరించుకునేలా బుద్ధి ప్రసాదించాలని కోరుతూ బుధవారం వారు పట్టణంలోని గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో నూతనంగా తీసుకున్న మద్యం పాలసీతో మహిళలకు రక్షణ లేకుండా పోతుందన్నారు. ఆదాయం కోసం కాకుండా మహిళలకు రక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. విచ్చలవిడిగా మద్యం అందుబాటులో వస్తే నేరాలు జరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

ఇప్పేరు చెరువుకు జలకళ


ఇప్పేరు, కూడేరు గ్రామాల్లో భూగర్భ జలాలు పెరుగుతాయి.

కూడేరు: ఇప్పేరు చెరువుకు జలకళ వచ్చింది. 25 రోజులుగా మండల పరిధిలోని పి.నారాయణపురం వద్ద వెళ్లే హంద్రీ– నీవా సుజల స్రవంతి కాలువ నుంచి పిల్ల కాలువ ద్వారా చోళసముద్రం మీదుగా ముద్దలాపురం కృష్ణా జలాలు ఇప్పేరు చెరువులోకి వస్తున్నాయి. ముద్దలాపురం చెరువు నుంచి వంక కాలువ ద్వారా ఇప్పేరు చెరువులోకి నీరు చేరుతోంది. ఈ చెరువులో నీరు నిల్వ ఉంటే పి.నాగిరెడ్డి పల్లి, అంతరగంగ, ఇప్పేరు, కూడేరు గ్రామాల్లో భూగర్భ జలాలు పెరుగుతాయి.

అక్రమంగా కలప దుంగల తరలింపు

రాయదుర్గం: మొక్కను పెంచి చెట్టుగా ఎదిగేలా చేయడం ఎంతో కష్టం. చాలా సమయం పడుతుంది. అదే చెట్టును కూల్చాలంటే నిమిషాలు చాలు. పైగా పర్యావరణానికి ఎనలేని నష్టం. కర్ణాటక సరిహద్దునున్న రాయదుర్గం పరిసరాల్లో కొందరు అక్రమార్కులు వృక్షాలను తెగ నరకుతూ జేబులు నింపుకుంటున్నారు. అటవీభూములు, రైతుల పొలాల వద్ద వృక్షాలు అక్రమ కలప వ్యాపారుల స్వార్థానికి నేలకూలుతున్నాయి. చెట్టు కొట్టాలంటే అటవీశాఖ అధికారుల అనుమతులు తప్పనిసరి. అందుకు అనుగుణంగా మొక్కలు నాటినట్లు చూపించాలి. ఇవేమీ లేకుండా రాత్రి వేళల్లో దర్జాగా కలపను అక్రమంగా సరిహద్దు దాటిస్తున్నారు. మంగళవారం రాత్రి అనంతపురం బైపాస్‌లో సుమారు మూడు లారీల్లో అక్రమంగా కలప తరలించారు. ఈ విషయాన్ని స్థానిక అటవీశాఖ అధికారి దృష్టికి తీసుకెళ్లగా.. బైపాస్‌లో నిఘా ఉంచి అక్రమ కలప రవాణాను అడ్డుకుంటామన్నారు.

పసుపు - కుంకుమ కింద ఇచ్చిన భూమి అక్రమం ఎలా అవుతుంది?

బొమ్మనహాళ్: మండలంలోని దర్గాహొన్నూరు గ్రామానికి చెందిన ఈశ్వరమ్మ తన ఆడపిల్లలకు పసుపు కుంకుమ కింద ఇచ్చిన భూమి అక్రమం ఎలా అవుతుందని వైఎస్సార్‌సీపీ నాయకుడు నుంకేష్ ప్రశ్నించారు. దర్గాహొన్నూరు గ్రామంలో తాను అక్రమంగా పాసు పుస్తకం చేసుకున్నానని టీడీపీ నాయకుడు కేశప్ప ఆరోపించడాన్ని ఆయన ఖండించారు. బుధవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఈశ్వరమ్మ, మంగళమ్మ కలిసి పార్వతమ్మకు రెండెరాల భూమిని పసుపు కుంకుమ కింద ఇచ్చారని తెలిపారు. దీన్ని అక్రమంగా పాసు పుస్తకాలు చేసుకున్నారని కేశప్ప ఆరోపించడం సరికాదన్నారు. ఈ భూమి తమ కుటుంబ సభ్యులకు సంబంధించిన సమస్య అని ఎవరి ఆస్తినీ అక్రమంగా దోచుకోలేదన్నారు. కోర్టులో కేసు నడుస్తోందని స్పష్టం చేశారు. కుటుంబ సమస్యలను తీసుకొచ్చి రాజకీయం చేయడం తగదన్నారు.

రెవెన్యూ ఆర్‌ఐ బదిలీ

గుమ్మఘట్ట: మండల రెవెన్యూ కార్యాలయంలో ఆర్‌ఐగా పనిచేస్తున్న చంద్రశేఖర్ కణేకల్లుకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో రాయదుర్గంలో ఎన్నికల సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న రామాంజినేయులు గుమ్మఘట్టకు బదిలీపై వచ్చినట్లు కార్యాలయ వర్గాలు వెల్లడించాయి.

ఉపాధి పనులపై గ్రామసభలు


కమ్మూరు గ్రామసభలో మాట్లాడుతున్న సర్పంచ్ రంగారెడ్డి


కూడేరు: ఉపాధి హామీ పథకం కింద 2025–26 ఆర్థిక సంవత్సరంలో చేపట్టే అభివృద్ధి పనుల ఎంపిక కోసం బుధవారం మండల వ్యాప్తంగా అన్ని పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించారు. సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ప్రజలు గ్రామ సభల్లో పాల్గొన్నారు. తొలుత జాతిపిత మహాత్మ గాంధీ జయంతిని పురస్కరించుకొని చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అత్యవసర, ప్రాధాన్యత గల పనుల వివరాలను ప్రజా ప్రతినిధులు, ప్రజలు అధికారుల దృష్టికి తీసుకు వచ్చారు. అభివృద్ధి పనులు చేపట్టేందుకు తీర్మానాలు చేశారు. కార్యక్రమంలో ఏపీఓ తులసీ ప్రసాద్, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఘనంగా కేఎస్‌సీసీ చర్చి వార్షికోత్సవం


మాట్లాడుతున్న పాస్టర్ ఇమ్మానుయేలు

రాయదుర్గంటౌన్: పట్టణంలోని రాజీవ్‌గాంధీ కాలనీలోని కింగ్ ఆఫ్ షాలేమ్ క్రైస్ట్ చర్చి వార్షికోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. పాస్టర్ కిరణ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన సదస్సుకు అనంతపురం జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగరాజు, కర్ణాటకలోని మాన్వి నుంచి పాస్టర్ ఇమ్మానుయేలు హాజరయ్యారు. వక్తలు మాట్లాడుతూ ఎన్ని శ్రమలు వచ్చినా నీ భక్తిని విడిచి పెట్టకు, సహోదరుల ఐక్యతలో దాగివున్న మేలు అంశాలపై వివరించారు. కార్యక్రమంలో చర్చి అభివృద్ధి మండలి సభ్యులు రాజశేఖర్, రామాంజనేయులు, మురళి, రాజన్న, చిన్నబాబు, గోపిచంద్ పాల్గొన్నారు.

నేటి నుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు



విద్యుద్దీప అలంకరణలో జగదీశ్వరి ఆలయం (ఇన్‌సెట్‌లో) అలంకరణలో జగదీశ్వరి మూలవిరాట్

ఉరవకొండ: దేవీ శరన్నవ రాత్రి ఉత్సవాలకు ఉరవకొండలోని ప్రసిద్ధ జగదీశ్వరి దేవస్థానం ముస్తాబయ్యింది. గురువారం నుంచి 12వ తేదీ వరకు ఉత్సవాలు సాగుతాయి. ఆలయ రోడ్డు పొడవునా రంగురంగుల విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలంకరించారు. వేదపండితుల ఆధ్వర్యంలో నిత్య హోమాలు, భక్తులకు అన్నదాన కార్యక్రమాలు ఉంటాయని ఆలయ ధర్మకర్త గాజుల శ్యామలమ్మ తెలిపారు. అమ్మవారి దర్శనానికి జిల్లా నలమూలల నుంచే కాక కర్ణాటక నుంచి కూడా భక్తులు వస్తారన్నారు.

కణేకల్లు: కణేకల్లులోని శరన్నవరాత్రి ఉత్సవాలకు కన్యకాపరమేశ్వరీ, దుర్గాదేవీ, కనకదుర్గ ఆలయాలు ముస్తాబయ్యాయి. ఆలయాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లను చేశారు. వివిధ ఆలయాల్లో అమ్మవారు రోజుకో రూపంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. తొమ్మిరోజుల పాటు ఉత్సవాలు కొనసాగనున్నాయని ఆయా ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు.

మొక్కల పెంపకంతో మానవాళి మనుగడ


శీగలపల్లి వద్ద మొక్కలు నాటుతున్న దృశ్యం

కుందుర్పి: మొక్కల పెంపకంతోనే మానవాళి మనుగడ సాధ్యమని ఆదివాశీ వెల్ఫేర్ కంపెనీ మేనేజర్ నవీన్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం కుసుమగిరి రైతు సంఘం పర్యవేక్షణలో మండలంతో పాటు కళ్యాణదుర్గం డివిజన్ వ్యాప్తంగా 70 వేల మొక్కలు నాటినట్లు సంస్థ ప్రతినిధులు లక్ష్మీపతి, నరసింహమూర్తి తెలిపారు. ఈసందర్భంగా వారు పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించారు.